31వ వసంతంలోకి

# చురకలు

కరీంనగర్, జగిత్యాల, పెద్దపల్లి, రాజన్న సిరిసిల్లా

గురువారం మే 28 2026 | పేజీలు 8

# 56 వేల క్వింటాళ్ల మక్కల ధాన్యం తూకం



**చురకలు విలేకరి, రాయికల్, మే 27 :** గతంలో ఎన్నడూ లేని విధంగా ఈ సంవత్సరం కొనుగోలు కేంద్రంలో 56 వేల క్వింటాళ్ల మక్కలు ధాన్యం తూకం జరిగిందని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ అన్నారు. బుధవారం రాయికల్ పట్టణంలోని మార్కెట్ యార్డులో మొక్కల కొనుగోలు కేంద్రాన్ని ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రాయికల్ పట్టణంలో కొనుగోలు కేంద్రాల్లో ఇప్పటివరకు 19 వందల రైతుల నుండి 56 వేల క్వింటాళ్ల మక్కల ధాన్యం తూకం వేయడం జరిగిందని అన్నారు. సుమారు 13 కోట్ల రూపాయల ధాన్యం తూకం కాగా 10వేల క్వింటాళ్ల ధాన్యం తూకానికి సిద్ధంగా ఉందని వారం రోజుల్లో ధాన్యం తూకం వేయాలని అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. -మిగతా 2లో



# గాలి వాన బీభత్సం...!

**అకాల వర్షం...అపార నష్టం**
**కొనుగోలు కేంద్రాల్లో తరిసిన ధాన్యం,**
**తడిసిన దాన్యం బస్తాలు**
**గాలివాన బీభత్సానికి విరిగిపడ్డ విధ్యుత్ స్దంబాలు**

**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (27):** అన్నదాతలు అరుగాలం శ్రమించి పండిచిన పంటలు అకాల వర్షం గాలి వాన బీభత్సంతో నిట మునిగి అపార నష్టం జరిగింది. జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోని గోదుర్,తిమ్మపుర్, తిమ్మపుర్ తండ,యామపుర్, ఫకిర్ కోండపుర్,వేములకుర్తి, బర్దిపుర్, ములరాంపుర్, ఎర్దండి, కోమటికోండాపుర్, వర్షకోండ, డబ్బ,అమ్మకపెట్, ఇబ్రహింపట్నం, కేశాపుర్, కోజన్ కోత్తుర్,ఎర్రాపుర్ గ్రామలలో మంగళవారం రాత్రి గాలివాన భివత్సం తో చెతికి వచ్చి కోనుగోలు కేంద్ర లలో విక్రయానికి ఉన్న వరి ,మెక్కజోన్న, నువ్వు కూప్పలు తడిసాయి,పలు చోట్ల రాళ్ళ పిడుగులు పడ్డాయి. మామిడి కాయలు నెల రాలయి,పలు చోట్ల విధ్యుత్ వైర్లు చెట్లు కోమ్ముల విరిగి పఢ్డాయి. బుధవారం ఎఇ సతిష్ సిబ్బందితో కలిసి మరమ్మతులు చేయించారు మండలంలో 18 విధ్యుత్ స్తంభాలు విరిగిపడ్డట్టు అంచనా వేశారు. అకాల వర్షం తో మండలం లో బారి నష్టం జరిగింది. కొనుగోలు కేంద్రాల్లో వరి ధాన్యం కుప్పల్లో నిల్లు నిలిచాయి. కొనుగోలు చేసి తుకం వేసిన దాన్యం బస్తాలు తడిసి ముద్దయ్యాయి.దింతో రైతులు తీవ్ర ఇక్కట్లు పడుతూ దాన్యం రాశులను కాపాడుకునే ప్రయత్నంలో ఉన్నారు. కొనుగోలు వేగవంతం చేసి ధాన్యాన్ని మెలకు తరలించాలని రైతులు కోరుతున్నారు.








**చురకలు ప్రతినిధి, జబ్బార్ ఖాన్ కమాన్ పూర్ పెద్దపల్లి జిల్లా :** ముస్లింల పవిత్ర పండుగలో బక్రీద్ పండుగ ఒకటి త్యాగానికి ప్రతీక బక్రీద్ పండుగ గురువారం ఈ పండుగను ముస్లిం సోదరులు భక్తిశ్రద్ధలతో జరుపుకొనున్నారు. దీని కొరకు వివిధ పట్టణాల్లో గల ఈద్గాల్లో ముస్లిం సోదరులు (నమాజ్) చేసేందుకు ప్రత్యేక ప్రార్థనలను ఏర్పాటు చేశారు. ఈద్-ఉల్-అధా వివరాల్లోకి వెళితే ఇలా ఉంది.బక్రీద్‌ను 'ఈద్ ఉల్ అధా' లేదా 'ఈద్ ఉల్ జుహా' అని కూడా అంటారు. ఇది ముస్లింలకు రంజాన్ తర్వాత అత్యంత ముఖ్యమైన పండుగ. త్యాగానికి ప్రతీక ఈ పండుగ.

**బక్రీద్ వెనుక ఉన్న హృదయాన్ని కలిచివేసే కథ**

ప్రవక్త ఇబ్రహీం పరీక్ష

అల్లాహ్ పంపిన ప్రవక్తల్లో ఒకరు హజ్రత్ ఇబ్రహీం. ఆయనకు, భార్య హాజరాకు చాలా వయస్సు వచ్చాక ఒక కొడుకు పుట్టాడు. అతని పేరు ఇస్మాయిల్. ఎన్నో దశాబ్దాలు ప్రార్థించిన తర్వాత పుట్టిన బిడ్డ కాబట్టి ఇబ్రహీంకు ఇస్మాయిల్ అంటే ప్రాణం. ఒకరోజు ఇబ్రహీంకు కలలో అల్లాహ్ దూతలు కనిపించారు. "నీకు అత్యంత ప్రియమైన దాన్ని నా కోసం త్యాగం చేయి" అని ఆదేశించారు. ఇబ్రహీం నిద్ర లేచి ఆలోచించాడు. తనకు ప్రాణం కంటే ఎక్కువైనది కొడుకే. అంటే అల్లాహ్ తన కొడుకును బలి కోరుతున్నాడని అర్థం చేసుకున్నాడు.

తండ్రీ కొడుకుల విధేయత

ఇబ్రహీం విషయం అంతా కొడుకు ఇస్మాయిల్‌తో చెప్పాడు. అప్పుడు ఇస్మాయిల్‌కు 9 ఏళ్లు. ఆ చిన్నారి భయపడలేదు. "నాన్నా! అల్లాహ్ ఆదేశం అయితే నన్ను బలి ఇవ్వండి. నేను సహిస్తాను" అన్నాడు.తండ్రి ప్రేమతో వెనకడుగు వేస్తాడేమో అని ఇస్మాయిల్ తన కళ్ళకు తానే గంతలు కట్టుకున్నాడు. "నాన్నా, నా మెడపై కత్తి పెట్టేటప్పుడు మీకు జాలి కలగకూడదు. మీరు కూడా కళ్ళకు గంతలు కట్టుకోండి" అని కోరాడు.

**అల్లాహ్ ప్రసన్నత -- ఖుర్బానీ ప్రారంభం**

ఇబ్రహీం కళ్ళకు గంతలు కట్టుకొని, కొడుకు మెడపై కత్తి పెట్టబోయాడు. సరిగ్గా అదే సమయంలో అల్లాహ్ తన దూత ద్వారా ఇస్మాయిల్ స్థానంలో ఒక పొట్టేలును ఉంచాడు.అల్లాహ్ ఇలా ప్రకటించాడు: "ఇబ్రహీం! నీవు కలను నిజం చేసి చూపించావు. దైవం కోసం గొప్ప త్యాగానికి సిద్ధపడ్డావు. ఇది ఒక స్పష్టమైన పరీక్ష. నేను ఒక పెద్ద ఖుర్బానీని పరిహారంగా ఇచ్చి ఆ బాలుణ్ణి విడిపించుకున్నాను". అప్పటి నుంచి ప్రతి సంవత్సరం ఇదే రోజున జంతువును బలి ఇవ్వడం ఆనవాయితీగా వస్తోంది.

**బక్రీద్ ఎలా జరుపుకుంటారు?**

**హజ్ యాత్ర:** ఇస్లాంలోని 5 ప్రధాన సూత్రాల్లో హజ్ ఒకటి. బక్రీద్‌కు ముందు లక్షలాది మంది మక్కా వెళ్లి హజ్ చేస్తారు. హజ్ పూర్తి అయిన వెంటనే బక్రీద్ జరుపుకుంటారు.

ప్రత్యేక ప్రార్థన: బక్రీద్ రోజు ఉదయం ఈద్గాలో సామూహిక నమాజ్ చేస్తారు. ఖుద్బా అనే ధార్మిక ప్రసంగం వింటారు.

. **ఖుర్బానీ - త్యాగం:** ఆర్థిక స్థోమత ఉన్న ప్రతి ముస్లిం ఒంటె, మేక, గొర్రె, ఎద్దు లాంటి నెమరు వేసే జంతువును మాత్రమే బలి ఇస్తారు. కోడిపుంజును ఇవ్వరాదు.

– 5 ఏళ్లు దాటిన -మిగతా 2లో

## కోటేశ్వర స్వామి ఆలయంలో పోలీస్ విస్తృత తనిఖీలు



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 27.:** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ కోటేశ్వరస్వామి ఆలయం,పరిసరాల్లో బుధవారం ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తో పోలీస్ బృందాలు విస్తృత తనిఖీలుచేపట్టారు. జిల్లా ఎస్ పి అశోక్ కుమార్, డీఎస్పీ పురుషోత్తంరెడ్డి ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు వెల్గటూర్ ఎస్సై తెలిపారు. ఆలయంలోపల అనుమానాస్పద ప్రదేశాలను, ఆలయ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రజల భద్రత దృష్ట్యా అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు,బ్యాగులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆలయ సిబ్బందికి పోలీసులు సూచించారు. ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని ప్రజల సహకారంతోనే శాంతి భద్రత లను కాపాడగలమని ప్రజల భద్రతే లక్ష్యంగా ఇలాంటి తనిఖీలు నిరంతరం చేపట్టడంజరుగుతుందని ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.

## వివాహిత అవయవ దానం

### -పలువురి జీవితాల్లో వెలుగులు ప్రసరించి మానవత్వం చాటుకున్న సుప్రియ..



**చురకలు విలేఖరి జగిత్యాల, మే, 27:** పట్టణం లోని హనుమాన్ వాడ కు చెందిన అక్కపెల్లి ప్రవీణ్ సతీమణి సుప్రియ (25) అనే మహిళ స్కూటీ బండి నడిపించడం నేర్చుకునే క్రమంలో బండి పై నుండి ప్రమాదవశాత్తు పడి తలకు బలమైన గాయాలు కాగా, చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించారు. వైద్యులు మెరుగైన వైద్యం కోసం ఆమెను హైదరాబాదులోని యశోద హాస్పిటల్ కి తీసుకెళ్లాలని సూచించారు.గత 3 రోజులుగా యశోద ఆసుపత్రిలో వెంటిలేటర్ పై ఉంచి వైద్యులు చికిత్స అందిస్తున్నారు. కానీ ఆమె ఆరోగ్యం కుదుటపడక పోగా మరింత విషమంగా మారి బ్రెయిన్ డెడ్ (జీవన్మృతురాలు) అయిందని తాను తిరిగి కోలోకోవడం కష్టతరమని డాక్టర్లు నిర్ధారణ చేశారు.గత మూడు రోజులుగా మృత్యువు తో పోరాడిన సుప్రియ గతరాత్రి తుది శ్వాస విడిచారు.దీనితో ఆమె భర్త అక్కపెల్లి ప్రవీణ్, కుటుంబ సభ్యులు మహిళ అవయవాలను స్వచందంగా దానం చేయడానికి ముందుకు రావడంతో, ఆసుపత్రి వైద్యులు జీవన్ దాన్ ప్రతినిధులతో మాట్లాడి అవయవ దానం చేయడానికి కావాల్సిన ఏర్పాట్లు చేశారు.దీనితో సుప్రియ శరీరంలోని ప్రధాన అవయవాలైన గుండె, ఊపిరితిత్తులు, కళ్ళు, మూత్రపిండాలు, కాలేయం ను జీవన్ దాన్ ప్రతినిధులు సేకరించి అనంతరం వారు మృతురాలి కుటుంబ సభ్యులతో మాట్లాడుతూ ఈ అవయవాలతో చాలా మంది జీవితాల్లో కొత్త వెలుగులు ప్రసరింపజేసిందని సుప్రియను కొనియాడారు., ఆమెకు భర్త ఇద్దరు కూతుర్లు తేజశ్రీ (6), వైష్ణక (3) ఉన్నారు అతి చిన్న వయసులో ఇద్దరు పిల్లలని వీడి అనంత లోకాలకు వెళ్లిన సుప్రియ ఉదంతం తెలిసిన ప్రతి ఒక్కరు ఒక వైపు కొనియాడుతుంటే, మరోవైపు కుటుంబ సభ్యులు, ప్రాంత ప్రజలు చిన్న పిల్లలను చూసి కన్నీటి పర్యంతమౌతున్నారు.ఇక మరికొందరు పట్టణ ప్రముఖులు సుప్రియ చిరంజీవిగా మిగిలిపోయిందని ప్రశంసిస్తున్నారు

## 56 వేల క్వింటాళ్ల మక్కల ధాన్యం తూకం

**మొదటి పేజీ తరువాయి...**గతంలో ఎన్నడూ లేని విధంగా మూడు రేట్లు అధికంగా మొక్కజొన్న దాన్యం పంట వచ్చిందని తెలిపారు. వేసవికాలం పంటవేయాలంటే రైతులు దిగుబడి లేక ఇబ్బందులు పడేవారని రాయికల్ మండల చెరువులు వేసవికాలంలో నీరు లేక భూగర్భ జలాలు లేక ప్రజలు తీవ్ర తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొనే వారిని భూగర్భ జలాల వృద్ధికి గతంలో తొంబర్రావుపేట్ డి 52 కెనాల్ వద్ద తూము ఏర్పాటు చేసి రాయికల్,చేర్ల కొండాపూర్ నుండి బోర్నపల్లి, అటవీ గ్రామీణ ధావన్ పెల్లి వరకు చెరువులలో నీరు చేరి భూగర్భ జలాలు వృద్ధి చెంది త్రాగునీటి, సాగునీటి కొరత తీరిందన్నారు. ఇటిక్యాల్,బోర్నపల్లి, కొత్తపేట్ వాగుపై చెక్ డ్యాములు ఏర్పాటు చేశానని దీంతో భూగర్భ జలాలు మరింత వృద్ధి చెందాయని పేర్కొన్నారు.మన రాష్ట్ర ప్రభుత్వం మాత్రమే మొక్కజొన్న ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని మొత్తం మక్కాలను కొనుగోలు చేసే విషయంలో ప్రభుత్వం మీకు అండగా ఉంటుందని మొత్తం మక్కాలను కొనుగోలు చేస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ,మండల నాయకులు అధికారులు రైతులు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# త్యాగానికి ప్రతీక బక్రీద్

**మొదటి పేజీ తరువాయి...**ఒంటె, 2 ఏళ్లు దాటిన ఎద్దు, 1 ఏడాది దాటిన మేక/గొర్రెను బలి ఇవ్వాలి.

- అవయవ లోపం లేని, ఆరోగ్యకరమైన జంతువు అయి ఉండాలి.

మూడు భాగాలు: బలి ఇచ్చిన మాంసాన్ని 3 భాగాలు చేస్తారు.

- ఒక భాగం పేదలకు
- ఒక భాగం బంధువులు, స్నేహితులకు
- ఒక భాగం తమ కుటుంబానికి

బక్రీద్ ఇచ్చే సందేశం ఏమిటి?

. త్యాగం: అల్లాహ్ ఆదేశం కోసం అత్యంత ప్రియమైన దాన్ని కూడా వదులుకోవడానికి సిద్ధంగా ఉండాలి.

. విధేయత: తండ్రి ఇబ్రహీం, కొడుకు ఇస్మాయిల్ ఇద్దరూ చూపిన విధేయత ముస్లింలందరికీ ఆదర్శం.

. సమానత్వం: ఖుర్బానీ మాంసాన్ని పేదవాడికి కూడా పంచడం ద్వారా ధనిక, పేద తేడా లేకుండా అందరూ కలిసి పండుగ చేసుకోవాలి అనే సందేశం ఉంది.

దైవ సాన్నిధ్యం: ఖుర్బానీ అంటే రక్తమాంసాలు కాదు. భక్తి, త్యాగభావం, భయభక్తులే అల్లాహ్‌కు చేరతాయి.

ఖుర్బానీ అంటే అర్థం: సాన్నిధ్యం, సామీప్యం, సమర్పణ, త్యాగం. దైవం కోసం ప్రాణత్యాగానికైనా వెనుకాడకూడదు అనేది పరమార్థం.

అందుకే బక్రీద్‌ను ‘త్యాగాల పండుగ’ అంటారు. ఇది కేవలం మాంసాహార పండుగ కాదు, మనలోని స్వార్థాన్ని, అహాన్ని బలి ఇచ్చి త్యాగగుణాన్ని పెంచుకోవాలని చెప్పే పండుగ.

# రైతుల గోస పట్టించుకోని రాష్ట్ర ప్రభుత్వం



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 27 :** రాష్ట్ర ప్రభుత్వం రైతుల గోస పట్టించు కోకపోవడంపై భారతీయ జనతా పార్టీ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం మంథని మండలం గుంజపడుగు గ్రామంలోని వడ్ల కొనుగోలు కేంద్రాన్ని బిజెపి శాసనసభ పక్ష నేత మహేశ్వర్ రెడ్డి, పార్లమెంట్ సభ్యులు ఈటల రాజేందర్, రఘునందన్ రావు సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వరి, మొక్కజొన్న, శనిగలు, కందుల కొనుగోళ్లను రాష్ట్ర ప్రభుత్వం గాలికి వదిలేసిందని ఆరోపించారు. బీజేపీ చేపట్టిన “రైతు గోస -- బీజేపీ భరోసా” కార్యక్రమం ద్వారా రైతులు ఎదుర్కొంటున్న సమస్య లపై రాష్ట్ర ప్రభుత్వానికి కనువిప్పు కలగా లని వారు ఆకాంక్షించారు. రాష్ట్రంలో ఇప్పటికే 80 శాతం ధాన్యం కొనుగోలు పూర్తయిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించినప్పటికీ, క్షేత్రస్థాయిలో పరిస్థి తులు అందుకు భిన్నంగా ఉన్నాయని వారు తెలిపారు. రాష్ట్రవ్యాప్తంగా కొను గోలు కేంద్రాల్లో లక్షలాది క్వింటాళ్ల ధాన్యం ఇప్పటికీ కుప్పలుగా పేరుకుపో యి ఉందని వారు ఆరోపించారు. మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు సొంత నియోజక వర్గంలోని కొనుగోలు కేంద్రాల్లో కూడా ఇదే పరిస్థితి ఉందన్నారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని కోరుతూ ఆందోళన చేపట్టిన రైతులపై కాటారం ప్రాంతంలో అక్రమ కేసులు నమోదు నమోదు చేయడం దురదృష్టకరమన్నారు. కొనుగోలు కేంద్రాల్లో సేకరించిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు తరలించేందుకు అవసరమైన లారీల కొరత తీవ్రంగా ఉందని వారు తెలిపారు. దీంతో ధాన్యం నిల్వలు కుప్పలు తిప్పలుగా పెరిగిపోతున్నాయని ఈ దుస్థితి వల్ల రైతులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ధాన్యం కొనుగోలు, రవాణా ప్రక్రియలను వేగవంతం చేసి రైతులకు న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వారి వెంట బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, మంథని నియోజకవర్గ ఇన్ ఛార్జ్ చందుపట్ల సునీల్ రెడ్డి, ఎమ్మెల్యేలు పైడి రాకేష్, వెంకటరమణ, పార్టీ సీనియర్ నాయకులు కొండపాక సత్య ప్రకాష్, రాపర్తి సంతోష్, పార్టీ నాయకులు సబ్బాని సంతోష్, సామల అశోక్, బొల్లం పల్లి లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లు త్వరగా పూర్తి చేయాలి





జగిత్యాల జిల్లాలో వరి ధాన్యం కొనుగోళ్ల సేకరణ ప్రక్రియ పర్యవేక్షణలో భాగంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ బుధవారం జగిత్యాల జిల్లా ఇబ్రహీం పట్నం మండలం వర్షకొండ గ్రామంలో ని వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మికంగా పరిశీలించారు.ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలకు వచ్చిన వరి ధాన్యాన్ని మ్యాచర్ వచ్చిన వెంటనే ఆలస్యం లేకుండా తూకం వేసి మిల్లులకు తరలించాలని అధికారులను ఆదేశించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా, సకాలంలో ధాన్యం కొనుగోలు ప్రక్రియను పారదర్శకంగా నిర్వహించాలని సూచించారు. ధాన్యం తూకం, నిల్వ మరియు రవాణా ప్రక్రియల్లో ఎటువంటి నిర్లక్ష్యం ఉండకూడదని, రైతులకు సమగ్ర సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సుచించారు, ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే డాటా ఎంట్రీ ఆన్లైన్ చేసి రైతులకు ఖాతాలో డబ్బులు జమ అయ్యే విధంగా చుడాలని అన్నారు. మిల్లుల వద్ద త్వరగా అన్లోడింగ్ చేసుకునే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు.జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయడంతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ అధికారులను ఆదేశించారు. రైతులు విక్రయించిన ధాన్యం సకాలంలో మిల్లులకు చేరేలా చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో మెట్ పెల్లి ఆర్డీవో నరసింహ రావు, డి సి యస్ ఓ జితేందర్ రెడ్డి , తహసీల్దార్ వరప్రసాద్ , ఎంపిడివో సి హెచ్ గణేష్ , సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 27** : నకిలీ విత్తనాలు అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని ధర్మపురి వ్యవసాయ అధికారి రాజ్ కుమార్, ఎస్ఐ జి.మహేష్ లు హెచ్చరించారు. బుధవారం ధర్మపురి మండలంలోని వివిధ విత్తన దుకాణాలను మండల వ్యవసాయాధికారి రాజ కుమార్, ధర్మపురి పట్టణ ఎస్సై జి.మహేష్ మండల టాస్క్ ఫోర్స్ టీం ఆధ్వర్యంలో ఆకస్మికంగా తనిఖీ చేశారు. దుకాణాలలోని వివిధ విత్తనాల స్టాక్ తనిఖీ చేసి అవి అధీకృత విత్తన సంస్థల నుండి వచ్చాయో లేదో, వాటి రసీదులను ధ్రువీకరించారు. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి రాజ్ కుమార్ మాట్లాడుతూ అందరూ డీలర్స్ తప్పనిసరిగా మన మండలానికి సరిపడ విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని, ముఖ్యంగా వరిలో మార్కెట్ లో అధిక డిమాండ్ ఉన్న సన్న రకాలను మాత్రమే రైతులు కొనుగోలు చేసేలా ప్రోత్సహించాలని, విత్తనాలను ఎంఆర్పీ ధరలకు మాత్రమే విక్రయించాలని విత్తనాలు కొనుగోలు చేసిన రైతులకు విధిగా రసీదు ఇవ్వాలని స్టాక్ రిజిస్టర్లు, బిల్ బుక్ లు రోజువారీగా అప్డేట్ చేయాలని, అదే విధంగా ప్రతి దుకాణం ముందు విత్తనాల లభ్యత ధరలకు సంబంధించిన బోర్డు ప్రదర్శించాలని తెలిపారు. పత్తి విత్తనాలకు సంబంధించి ఎవరైనా బిజి 3 విత్తనాలు అమ్మినట్లు తెలిసి ఎవరైనా డీలర్ లైసెన్స్ లేకుండా, అధిక ధరలకు అమ్మిన లేక బ్లాక్ మార్కెటింగ్ చేసిన అదే విధంగా సర్టిఫైడ్ కానీ విత్తనాలను అమ్మినట్లు తెలిస్తే విత్తన చట్టం 1966 ప్రకారం కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. యూరియా నిల్వలను కూడా తనిఖీ చేసి ఈ వానకాలం సీజన్ నుండి ఫెర్టిలైజర్ బుకింగ్ యాప్ నుండి మాత్రమే యూరియా కొనుగోలు చేసేలా రైతులకు తెలియజెప్పాలని, మండలంలో యూరియా కొరత లేకుండా ఎప్పటికప్పుడు స్టాక్ అందుబాటులో ఉంచాలని సూచించారు.

## అగ్ని ప్రమాదానికి గురైన ఈత వనం పరిశీలన



చురకలు విలేకరి, మెట్ పల్లి రూరల్, మే 27 :భారీ అగ్ని ప్రమాదంతో దగ్ధమైన ఈత వనంతో నష్టపోయిన బాధితులకు భాజపా అండగా నిలుస్తుందని జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు అన్నారు.మండలంలోని మెట్లచిట్టాపూర్, పెద్దాపూర్ మరియు కోనరావు పేట గ్రామాల్లో బుధవారం మండల అధ్యక్షులు కొమ్ముల రాజుపాల్ రెడ్డి ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ జగిత్యాల జిల్లా అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ అనూప్ రావు అగ్ని ప్రమాదంతో దగ్ధమైన ఈత వనం పరిశీలించారు. బాధిత గౌడన్నాలతో మాట్లాడుతూ భారీగా నష్టపోయిన గౌడ కుటుంబాలకు అండగా యుద్ధ ప్రాతిపదికన నష్టపరిహారాన్ని అందజేయాలని నిజామాబాద్ ఎంపీ అరవింద్ జిల్లా కలెక్టర్ కు లేఖ రాసినట్లు తెలిపారు. ఈత చెట్లు మాత్రమే కాకుండా బోర్ వెల్ మోటర్, కరెంటు స్టార్టర్లు పైపులతో పెద్ద ఎత్తున నష్టం జరగడం చాలా బాధాకరమని నష్టపోయిన కుటుంబాలకు పరిహారం అందే వరకు భారతీయ జనతా పార్టీ అండగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో తుకారాం గౌడ్, చిలువేరి మహేష్, రాజేందర్, గౌడ సంఘ సభ్యులు పాల్గొన్నారు.

### ప్రభుత్వ నిబంధనల ప్రకారం

## పాఠశాలల నిర్మాణాలు



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 27 :** ప్రభుత్వ నిబంధనల ప్ర కారం యంగ్ ఇండియా ఇంటిగ్రేటెట్ స్కూల్, కేంద్రీ య విద్యాలయాల నిర్మా ణాలు చేపడుతామని జగి త్యాల జిల్లా కలెక్టర్ బి.సత్యప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం చల్గల్లో ఏర్పాటు చేయనున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం స్థలాన్ని సంబంధిత అధికారులతో కలిసి జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల ప్రకారం యంగ్ ఇంటిగ్రేటెడ్ స్కూల్, కేంద్రీయ విద్యాలయం నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ మేరకు బుధవారం స్థల పరిశీలన చేయడం జరిగిందని, చేపట్టనున్న పాఠశాల నిర్మాణానికి అవసర మైన అన్ని సదుపాయాలను సమగ్రంగా ప్రణాళికాబద్ధంగా అమలు చేయనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల ఆర్డీవో మధు సూదన్, జగిత్యాల రూరల్ తహసీల్దార్ షాదాబ్ హకీమ్, సంబంధిత శాఖల అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## మాజీ మంత్రి పరామర్శ



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 27:** జగిత్యాల జిల్లా కేంద్రానికి చెందిన ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు, భారతి హాస్పిటల్ అధినేత డాక్టర్ రాచకొండ శ్రీనివాస్ మాతృమూర్తి రాచకొండ భారతి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా వారి కుటుంబాన్ని మాజీమంత్రి, బిఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి తాటిపర్తి జీవన్ రెడ్డి బుధవారం వారి స్వగృహంలో పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట తాటిపర్తి రామ చంద్రారెడ్డి, అమిత్ తదితరులున్నారు.

### అంజన్న దర్శించుకున్న

## ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్



**చురకలు ప్రతినిధి, జగిత్యాల, మే 27:** జగిత్యాల జిల్లా ప్రముఖ పుణ్యక్షేత్రమైన కొండగట్టు శ్రీ ఆంజనేయ స్వామి వారిని ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్ దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వస్తి వేదమంత్రాలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించిన తరువాత అర్చకులు శేష వస్త్రం కప్పి లడ్డు ప్రసాదం అందజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ రాష్ట్రం సుభిక్షంగా ఉండి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎస్. అంజనా రెడ్డి, ఏఈఓ గుండి హరిహరనాథ్, టెంపుల్ సూపరింటెండెంట్ ఉపాధ్యాయుల చంద్రశేఖర్ తదితర అధికారులు, ఉద్యోగులు పాల్గొన్నారు.

## లైంగిక వేధింపులపై అవగాహన



**చురకలు విలేకరి ఇబ్రహీంపట్నం మే (27):** జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి, డబ్బా గ్రామలలో ఉపాది హమి పనులు చేస్తున్న ఉపాధి కూలీల వద్దకు అంగన్వాడీ టిచర్లు వెళ్లి బుధవారం లైంగిక వేధింపుల పైన అవగాహన కల్పించారు. అనతరం మాట్లాడుతూ మహిళలకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళికలో భాగంగా కార్మిక శాఖ సమన్వయంతో పని ప్రదేశాలలో గౌరవశీ మరియు భద్రత ప్రైవేటు సంస్థలలో పోక్స్ చట్టం 2013 పైన అవగాహన కల్పించి,మహిళా కూలీలతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ తరి రామనుజం, గ్రామపంచాయతీ కార్యదర్శి రాపల్లి రవళి,గుదురు శ్రీకాంత్ ,అంగన్వాడీ టిచర్లు లోక సరిత,సుందగిరి గంగమణి,ఉప సర్పంచ్ రాపెల్లి మహేష్ ,ఫీల్డు అసిస్టెంట్ అబ్బ రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## వెల్గటూర్ లో ఫర్టిలైజర్ షాప్‌ల తనిఖీ



**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 27 :** జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు వెల్గటూర్ మండలంలో ఫర్టిలై జర్ షాప్ లను బుధవారం మండల వ్యవసాయాధికారి సాయికిరణ్ తనిఖీ చేపట్టారు. ఫర్టిలైజర్ షాప్ లోఎం ఆర్ పి కంటే ఎక్కువ రేట్లకు విక్రయాలు చేపట్టరాదని, పత్తి విత్తనాలు బి టి -×××, మరియు ఎచ్ టి విత్తనాలు విక్రయిస్తే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని తెలిపారు.షాపుల్లో బిల్లు బుక్స్, స్టాక్ రిజిస్టర్లను తనిఖీ చేశారు. మండలంలో లైసెన్స్ లేకుండా విత్తనాలు,ఫర్టిలైజర్ విక్రయాలు చేపడితే వారిపై చీటింగ్ కేసు నమోదు చేస్తామని హెచ్చరిం చారు.ఈ తనిఖీల్లో ఎంఏఓ తోపాటు స్థానిక పోలీస్ స్టేషన్ ఎస్సైఉదయకుమార్, రెవిన్యూ ఇన్స్పెక్టర్ రాంరెడ్డిపాల్గొన్నారు.

## నిత్యాన్నదాన సత్రానికి విరాళం అందజేత



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 27** జగిత్యాల జిల్లా కోరుట్లకు చెందిన వి. శ్రీరాములు కుటుంబ సమేతంగా బుధవారం కొండగట్టు శ్రీ ఆంజనేయస్వామి వారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయ ముఖ్య అర్చకులు పవన్ శేషవస్త్రం కప్పి లడ్డూ ప్రసాదం అందజేశారు. అనంతరం ఆలయంలో భక్తులకు ఉచిత అన్నప్రసాదం అందజేయడానికి నిర్వహిస్తున్న నిత్యాన్నదాన సత్రం కోసం రూ.50 వేల విరాళాన్ని ఆలయ అధికారులకు అందజేసి రశీదు పొందారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ హరిహర్నాథ్, సూపరింటెండెంట్ చంద్రశేఖర్, ఉప ప్రధాన అర్చకులు చిన్న రాము, టెంపుల్ ఇన్స్పెక్టర్ తూము శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## గాలి బీభత్సవానికి కొట్టుకపోయిన రేకుల షెడ్డు



**చురకలు విలేకరి, బీర్ పూర్, మే 27 :** బీర్పూర్ గ్రామానికి చెందిన నిరు పేద కుటుంబం అర్థిక ఇబ్బందుల కారణంగా ఇల్లు నిర్మాణం చేయ లేక చిన్న రేకుల షెడ్డులో నివాసం ఉంటున్నారు. దాసరి రాములు లత నివాసానికి చెందిన మంగళవారం గాలి దూమారంతో ఇంట్లో సామాను రేకుల షెడ్డు పూర్తిగా కొట్టుకపోవడంతో ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ ఎలమట్ల హరీష్ ప్రభుత్వ పరం ఆదుకొ ని ఇందిరమ్మ ఇల్లు మంజూరుకు కృషి చేస్తానన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలను సద్వినియోగం చేసుకోవాలి



**చురకలు విలేకరి, ధర్మపురి,మే 27 :** ధర్మపురి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన ప్రభుత్వ డిగ్రీ కళాశాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని జగిత్యాల జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ సంగనబట్ల దినేష్, మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మిలు అన్నారు. రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో పట్టణంలోని జూనియర్ కాలేజీ ఆవరణలో ఏర్పాటు చేస్తున్న డిగ్రీ కళాశాల భవన మరమ్మతుల నిమిత్తం రూ. 12 లక్షల వ్యయంతో చేపడుతున్న అభివృద్ధి పనులను బుధవారం వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా దినేష్,నాగలక్ష్మిలు మాట్లాడుతూ ధర్మపురి ప్రాంత విద్యార్థులకు ఉన్నత విద్య మరింత చేరువ కావడంతో పాటు స్థానికంగా డిగ్రీ విద్య అందుబాటులోకి రావడం ఎంతో ప్రయోజనకరమని తెలిపారు. మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ప్రత్యేక చొరవతో డిగ్రీ కళాశాల ప్రారంభం కావడం ప్రాంత అభివృద్ధికి దోహదపడుతుందని దినేష్,నాగలక్ష్మి లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల ఉపాధ్యక్షులు వేముల రాజేష్, కౌన్సిలర్లు సంగి ఆనంద్,ఒజ్జల లక్ష్మణ్, జింజరికాని సువర్ణ, దొనకొండ నరేష్, నాయకులు రఫియోద్దీన్, తిరుపతి,సాగర్,శ్రీనివాస్, భరత్ పాల్గొన్నారు.

## గోదావరి పుష్కరాలలో ప్లాస్టిక్ నియంత్రించాలని వినతి



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 27:** 2027లో ధర్మపురిలో జరిగే గోదావరి పుష్కరాలలో వాతావరణం పర్యావరణం పరిరక్షించేందుకు ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని స్వచ్ఛ భారత్ మిషన్ జిల్లా నాయకులు నాగిరెడ్డి మధుసూదన్ రెడ్డి ధర్మపురి మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మికి వినతిపత్రం సమర్పించారు. రాబోయే గోదావరి పుష్కరాల్లో భూమి మరియు పర్యావరణం పరిరక్షించేందుకు ముందస్తుగా సూచనలను చేసి ప్లాస్టిక్ వాడకాన్ని నియంత్రించాలని ఆయన కోరారు. ప్లాస్టిక్ వాడకంతో క్యాన్సర్ వాటితో పాటు అనేక వ్యాధుల బారిన ప్రజలు పడుతున్నారని ప్లాస్టిక్ భూమిలో కరగడానికి చాలా సమయం పడుతుందని తద్వారా భూమి కలుషితమవుతూ మొక్కలు పెరగడానికి సైతం అనేక ఇబ్బందులు ఎదురవుతాయని వినతిపత్రంలో కోరారు. ప్రజలకు, పర్యావరణానికి నష్టం వాటిల్లకుండా చర్యలు తీసుకోవాలని ఆయన వినతిపత్రంలో కోరారు. కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షుడు వేముల రాజేశ్, మున్సిపల్ కౌన్సిలర్ సంగి ఆనంద్ నాయకులు గాజు సాగర్,బొడ్ల శ్రీనివాస్ తదితరులున్నారు.

# పెట్రోల్ ధరలు కేంద్రం ఎందుకు తగ్గించడం లేదు?

**కేంద్ర విద్యాలయం తెలంగాణలో న్యాయబద్ధంగా ఏర్పాటు చేయాలి.**
**రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి ముఖేష్ ఖన్నా**



**చురకలు విలేకరి, జగిత్యాల, మే 27 :** కేంద్రం పెట్రోల్ డీజిల్ ధరలు ఎందుకు తగ్గించడం లేదని కాంగ్రెస్ రాష్ట్ర సేవాదళ్ కార్యదర్శి ముకేశ్ కన్నా పేర్కొన్నారు. జగి త్యాల పట్టణంలోని ప్రెస్ క్లబ్‌లో రాష్ట్ర కాంగ్రెస్ సేవాదళ్ కార్యదర్శి ముఖేష్ ఖన్నా బుధవారం విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. సమావేశంలో ముఖేసుకున్న మాట్లాడు తూ ఎంపీ ధర్మపురి అరవింద్ మరియు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు భోగ శ్రావణి పై తీవ్ర విమర్శలు చేశారు.గత పది రోజులుగా వారు చేస్తున్న వ్యాఖ్యలు ప్రజలను తప్పుదారి పట్టించేలా ఉన్నా యని ఆరోపించారు. కేంద్రీయ విద్యాల యం తెలంగాణకు న్యాయబద్ధంగా రావాల్సిందేనని, అందులో ఎంపీ అర వింద్ ప్రత్యేక గొప్పతనమేమీ లేదని పేర్కొన్నారు. స్థలం కేటాయింపులో కొంత జాప్యం జరిగినప్పటికీ దానిని రాజకీయంగా ఉపయోగించుకోవడం సరికాదన్నారు.భోగ శ్రావణిపై కూడా ఆయన ఘాటు విమర్శలు చేశారు. పోలీసులపై విమర్శలు చేయడం తగదని, అనుమతుల పరిమితిని దాటి కార్యక్రమాలు నిర్వహిస్తే పోలీసులు చూస్తూ ఊరుకోరని అన్నారు. ఎంపీ అరవింద్, భోగ శ్రావణి ఇద్దరూ పోలీస్ అధికారులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.పెట్రోల్, డీజిల్ ధరల అంశంపై కేంద్ర ప్రభుత్వం, 2014లో ఉన్న ధరలతో పోలిస్తే ప్రస్తుతం ధరలు ఎందుకు తగ్గించడం లేదని పేర్కొన్నారు. ఇక జగిత్యాల మున్సిపల్ రాజకీయాలపై స్పందిస్తూ, 2020 ఎన్నికల్లో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ సహకారంతోనే భోగ శ్రావణి చైర్‌పర్సన్‌గా గెలిచారని పేర్కొన్నారు.ఈ సమావేశంలో ఖుర్షిద్ అలీ మైనారిటీ సీనియర్ నాయకులు, ద్యావన పెల్లి రాజేందర్ సేవాదల్ జిల్లా బాధ్యులు ద్యావన పల్లి రాజేందర్, భోగ నాగభూషణం, ఊషాకోల గంగాధర్, కామటాల జగదీశ్, అబ్దుల్ రహీం, వినోద్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఆకాల వర్షానికి అపారనష్టం



**చురకలు విలేకరి, మల్లాపూర్, మే 27:** ఆకాల వర్షానికి అపార నష్టాన్ని నిన్న రాత్రి కురిసిన వర్షానికి మల్లాపూర్ మండలంలో రైతులకు నష్టం వాటిల్లింది. మండల కేంద్రంతో పాటు ఆయా వరిధాన్యం కొనుగోలు కేంద్రాల్లో రైతుల ధాన్యం తడిసి ముద్దయింది. ఆకాల వర్షానికి పంట నష్టపోయిన రైతులతో పాటు తడిసిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి ఆదుకోవాలని కోరుతున్నారు. ఈదురు గాలులతో కూడి వర్షంతో మండలంలోని కొత్త దాంరాజ్ పల్లి గ్రామంలోని కేరళ హై స్కూల్ చెందిన పై కప్పు రేకులు లేచిపోయాయి. అలాగే నడికుడ గ్రామంలోని మహిపాల్ రెడ్డికి చెందిన ఇంటిపైకప్పు రేకులు లేచిపోయాయి.

## అభివృద్ధి పనులు ప్రారంభించిన చైర్పర్సన్



**చురకలు విలేకరి, ధర్మపురి,మే 27 :** ధర్మపురి పట్టణ అభివృద్ధిలో భాగంగా బుధవారం 13వ వార్డులో పలు నూతన డ్రైనేజీ మరియు సీసీ రోడ్ల నిర్మాణ పనులను మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి కొబ్బరి కాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్పర్సన్ వేముల నాగలక్ష్మి, 13వ వార్డు కౌన్సిలర్ చీపిరిశెట్టి రాజేష్ కలిసి భూమి పూజ నిర్వహించి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ అభివృద్ధి పనుల ద్వారా వార్డు ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు అందుబాటులోకి రావడంతో పాటు, వర్షాకాలంలో నీటి నిల్వ సమస్యలు తగ్గుతాయని నేతలు తెలిపారు. పట్టణ అభివృద్ధికి మున్సిపాలిటీ కట్టుబడి ఉందని, అన్ని వార్డుల్లో అభివృద్ధి పనులు చేపడుతున్నామని చెప్పారు. కౌన్సిలర్ చీపిరిశెట్టి రాజేష్ మాట్లాడుతూ 13వ వార్డులో ప్రజల సమస్యలను దృష్టిలో ఉంచుకుని ఈ పనులు ప్రారంభించామని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, కౌన్సిలర్లు,సంగి ఆనంద్, జింజరికాని సువర్ణ, నాయకులు సీపతి సత్యనారాయణ, అశెట్టి శ్రీనివాస్, రఫియోద్దీన్, అప్పం తిరుపతి, గడిపెల్లి సత్యనారాయణ, ప్రజా ప్రతినిధులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## విద్యా శాఖలో అక్రమ డిప్యూటేషన్లను వెంటనే రద్దు చేయాలి..



**చురకలు విలేఖరి జగిత్యాల, మే, 27 :** జిల్లాలో విద్యాశాఖలో 2026-27 విద్యా సంవత్సరంలో ఎలాంటి అక్రమ డిప్యూషన్లకు, అవకతవ కలకు తావు లేకుండా చూడాల ని జిల్లా విద్యాధికారిని టీఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుక్కోవల శ్యాంసుందర్ అంబటి భూమేశ్వర్లు కోరారు. నిబంధనలకు విరుద్ధంగా ఎలాంటి అక్రమ డిప్యూటేషన్లను ప్రోత్సహించవద్దని, ఇదివరకు ఏమైనా అక్రమంగా కొనసాగినట్లయితే వాటిని వెంటనే రద్దు చేయాలని , ఇకముందు కూడా అక్రమ దిపుటేషన్లను ప్రోత్సహించ కూడదని జిల్లా విద్యాధికారి నీ కోరడం జరిగింది. అక్రమ డిపుటేషన్స్ నీ టీఎస్ యుటిఎఫ్ సహించదన్నారు..

## మహిళా చట్టాలపై అవగాహన ఉండాలి



**చురకలు విలేకరి, ధర్మపురి, మే 27:** మహిళలు మహిళా చట్టాల పై న అవగాహన కలిగి ఉండాలని మున్సిపల్ చైర్ పర్సన్ వేముల నాగలక్ష్మి సూచించారు. జగిత్యాల జిల్లా మహిళా సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ కార్యక్రమంలో భాగంగా బుధవారం మున్సిపల్ కార్యాలయంలో మహిళల వారోత్సవాల సందర్భంగా పోక్సో చట్టంపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వేముల నాగలక్ష్మి మాట్లాడుతూ మహిళలపై వేధింపుల నిరోధక చట్టాలపై ప్రతి ఒక్కరికి అవగాహన ఉండటం చాలా అవసరమని తెలిపారు. మహిళల భద్రత, గౌరవం మరియు హక్కుల పరిరక్షణకు ప్రభుత్వం అనేక చట్టాలను అమలు చేస్తోందని పేర్కొన్నారు. ముఖ్యంగా కార్యాలయాలు, విద్యాసంస్థలు, ఇతర ప్రదేశాల్లో మహిళలపై జరిగే వేధింపులను అరికట్టేందుకు క్షాఇ చట్టం కీలక పాత్ర పోషిస్తుందన్నారు. మహిళలు తమ హక్కులను తెలుసుకొని ధైర్యంగా ముందుకు రావాలని, సమస్యలు ఎదురైనప్పుడు సంబంధిత అధికారులను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మామిళ్ల శ్రీనివాస్, వైస్ చైర్మన్ ఇందారపు రామన్న, వార్డు కౌన్సిలర్లు సంగనబట్ల సంతోషిని, విరవేణి నాగలక్ష్మి, జంజిరికాని సువర్ణ, మున్సిపల్ కోఆప్షన్ మెంబర్స్ అశెట్టి మమత, అరుణ, మెప్మా టిఎంసి రాధ, మహిళా సంఘాల కార్యకర్తలు, మహిళా సంక్షేమ శాఖ అధికారులు,ఆశా కార్యకర్తలు, సిబ్బంది, మహిళలు పాల్గొన్నారు.

# ఐకెపి వివోఏల సమస్యల పరిష్కారం కోసం కృషి చేస్తా

**-సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్చార్జ్ శ్రీ కేకే మహేందర్ రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 27 :** ఎల్లారెడ్డిపేట మండలంలోని ఐకెపి వివోఏల సమస్యలను మంత్రి వర్యులు సీతక్కకు తెలంగాణరాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకపోతా పరిష్కారం కోసం కృషి చేస్తానని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ కేకే మహేందర్ రెడ్డి అన్నారు.తెలంగాణ ఐకెపి వివోఏల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఎల్లారెడ్డిపేట మండల పరిషత్ కార్యాలయం ఎదుట తెలంగాణ ఐ కెపి వివోల జాయింట్ యాక్షన్ కమిటీ తరపున నిరాహార దీక్షలు చేపట్టారు, ఈ విషయం తెలుసుకున్న కేకే మహేందర్ రెడ్డి వారి దగ్గరికి వెళ్లగా వారు డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జాయింట్యాక్షన్ కమిటీ అధ్యక్షురాలు కొప్పుల రమ ఉపాధ్యక్షురాలు దొమ్మాటి రేణుక కార్యదర్శి నాయిని నీలిమ కోశాధికారి ఆడెపు శోభారాణి సహాయక కోశాధికారి తాటికొండ లావణ్యలు ఆయనకు అందజేశారు.మీ సమస్యల సాధన కోసం నిరాహార దీక్షలు చేపట్టడం న్యాయ బద్ధమే అయినప్పటికి ప్రభుత్వం వద్ద నిధులు లేక మీ సమస్యలు పరిష్కారానికి నోచుకోవడం లేదన్నారు.గత ప్రభుత్వ హాయంలో వి ఓఏలు సమ్మె చేసినప్పుడు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ఇవ్వడం జరిగిందనే విషయాన్ని ఆయన గుర్తు చేస్తు తాము అధికారంలో ఉన్నప్పటికీ మీ సమస్యల సాధన కోసం కృషి చేస్తామన్నారు.మీ సమస్యలు పరిష్కరించేది తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే అని ఆయన అన్నారు.ఆయన వెంట ఏఏంసి చైర్మన్ షేక్ సభేరా బేగం గౌస్, మండల పార్టీ అధ్యక్షులు సద్ది లక్ష్మరెడ్డి సర్పంచ్ల ఫోరం మండల అధ్యక్షులు దొమ్మాటి నరసయ్య,ఏం సి వైస్ ప్రెసిడెంట్ గుండు రామ్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ నాయకులు వంగ గిరిధర్ రెడ్డి మరి శ్రీనివాస్ రెడ్డి సీనియర్ నాయకులు బండారి బాల్రెడ్డి,జనార్ధన్ రవి యాదవ్ పందిర్ల శ్రీనివాస్ గౌడ్ , మెండే శ్రీనివాస్ యాదవ్. షకీల్ వివిధ హోదాల్లో ఉన్న కాంగ్రెస్ జిల్లా, మండల నాయకులు అన్ని విభాగాల అధ్యక్షులు, మార్కెట్ కమిటీ సభ్యులు,కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులందరూ పాల్గొన్నారు.

**వివోఏల నిరవధిక సమ్మెకు బిఆర్ఎస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీల సంఘీభావం**

ఎల్లారెడ్డిపేట మండల కేంద్రంలో మండల విఒఏలు తమ సమస్యల పరిష్కారం కోసం నిరవధిక సమ్మె చేస్తుండగా బిఆర్ఎస్ పార్టీ తెలంగాణ రక్షణసేనపార్టీ వేరువేరుగాసంఘీ భావం తెలిపారు మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు. వివోఎల న్యాయపరమైన డిమాండ్లు పరిష్కారం అయ్యేవరకు బిఆర్ఎస్ పార్టీ టిఆర్ఎస్ పార్టీలు అండగా ఉంటాయని వివోఏలకు నాయకులు హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వరుస కృష్ణహరి, మాజీ జెడ్పిటిసి సభ్యులు చీటీ లక్ష్మణరావు టౌన్ ప్రెసిడెంట్ ఎడ్ల సందీప్ సర్పంచులు ఇల్లందుల గీతాంజలి శ్రీనివాస్ రెడ్డి,దరావత్ సుజాత కళ్యాణ్ నాయక్ అందే సుభాష్ ఎలగందుల నర్సింలు కొండ రమేష్గౌడ్ ఉప సర్పంచ్ల ఫోరంమండల అధ్యక్షులు మందాటి రాము సిత్యానాయక్, టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఇంచార్జి మజీద్,వరద సతీష్,భాస్కర్గౌడ్, సయ్యద్ జావిద్,ఆంజనేయులు, శ్రీనివాస్ రెడ్డి,ఉమేష్,రఫీక్,సిద్ధు , సయ్యద్ గౌస్,పాల్గొన్నారు.వివోఏలకు గొల్లపల్లి సర్పంచ్ భోజనాలు సమ్మె శిబిరం వద్దకు వెళ్లి సంఘీభావనం తెలిపి గొల్లపల్లి సర్పంచ్ కొండరమేష్ గౌడ్,ఉపసర్పంచ్ మణెమ్మ శ్రీనివాస్ రెడ్డిలు భోజనాలు సమకూర్చారు.



# శ్రీ కోటేశ్వర స్వామి ఆలయంలో పోలీస్ విస్తృత తనిఖీలు

**చురకలు, విలేఖరి, వెల్గటూర్, మే 27 :** జగిత్యాల జిల్లా వెల్గటూర్ మండలం కోటిలింగాల శ్రీ కోటేశ్వర స్వామి ఆలయం,పరిసరాల్లో బుధవారం ధర్మపురి సీఐ రాంనర్సింహారెడ్డి ఆధ్వర్యంలో వెల్గటూర్ ఎస్సై ఉదయ్ కుమార్ బాంబ్ స్క్వాడ్, డాగ్ స్క్వాడ్ తో పోలీస్ బృందాలు విస్తృత తనిఖీలు చేపట్టారు. జిల్లా ఎస్ పి అశోక్ కుమార్, డీఎస్పీ పురుషోత్తంరెడ్డి ఆదేశాల మేరకు ఈ తనిఖీలు చేపట్టినట్లు వెల్గటూర్ ఎస్సై తెలిపారు. ఆలయంలోపల అనుమానాస్పద



ప్రదేశాలను, ఆలయ పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ప్రజల భద్రత దృష్ట్యా అనుమానాస్పద వస్తువులు, వ్యక్తులు,బ్యాగులు కనిపిస్తే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఆలయ సిబ్బందికి పోలీసులు సూచించారు. ప్రజలు ఎల్లవేళలా అప్రమత్తంగా ఉండాలని ప్రజల సహకారంతోనే శాంతి భద్రత లను కాపాడగలమని ప్రజల భద్రతే లక్ష్యంగా ఇలాంటి తనిఖీలు నిరంతరం చేపట్టడంజరుగుతుందని ఎస్సై ఉదయ్ కుమార్ తెలిపారు.



# ఇందిరమ్మ ఇండ్లతో నిరుపేదల కల సాకారం

**-జిల్లాలో ఒకే రోజు 2700 ఇందిరమ్మ ఇండ్ల గృహ ప్రవేశాలకు ఏర్పాట్లు**

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**

**-గంభీరావుపేటలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహం ప్రారంభించిన కలెక్టర్**

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 27 :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల పథకంతో ఇండ్లు లేని నిరుపేదల కల సాకారమవుతుందని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ అన్నారు.బుధవారం గంభీరావుపేట మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయ సమీపంలో గృహ నిర్మాణ శాఖ ఆధ్వర్యంలో నిర్మించిన ఇందిరమ్మ నమూనా గృహాన్ని జిల్లా కలెక్టర్ ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశానుసారం ఇప్పటివరకు జిల్లా



వ్యాప్తంగా నిర్మాణం పూర్తయిన 2700 ఇందిరమ్మ ఇండ్లను వచ్చే నెల 1 వ తేదీన గృహ ప్రవేశాలు చేసేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, హౌసింగ్ పీడీ వెంకట మాధవ రావు, డీఈ సాజిద్, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్, సర్పంచ్ పద్మ, తదితరులు పాల్గొన్నారు.

## ఈటల రాజేందర్‌ను సన్మానించిన కౌన్సిలర్



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ మే 27 :** మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ ని మంథని బోయిన్ పేట్ ఇండిపెండెంట్ కౌన్సిలర్ పోతరవేని శ్రీలతక్రాంతి సన్మానించారు.ఈటెల రాజేందర్ బుధవారం మంథని విచ్చేసిన తెలంగాణ తొలి ఆర్థికశాఖ మంత్రి ప్రస్తుత మల్కాజ్ గిరి ఎంపీ ఈటెల రాజేందర్ అన్నా ని మర్యాద పూర్వకంగా బోయిన్ పేట్ 6వ వార్డ్ ఇండిపెండెట్ పోతనమైన శ్రీలత పోతారమైన క్రాంతి శాలువాతో సత్కరించారు.

## లైంగిక వేధింపుల చట్టంపై అవగాహన ఉండాలి



**చురకలు ప్రతినిధి కమాన్పూర్ మే 27 :** లైంగిక వేధింపులు చట్టంపై మహిళలకు అవగాహన కలిగి ఉండాలి అని జిల్లా మహిళా సాధికారత కేంద్రం కోఆర్డినేటర్ దయా అరుణ అన్నారు.బుధవారం జిల్లా మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో పెద్దపల్లి మున్సిపల్ కార్యాలయం నందు పెద్దపల్లి మున్సిపల్ ఆర్ పి లకు పని ప్రదేశాలలో లైంగిక వేధింపుల చట్టం యొక్క ప్రాముఖ్యత, ఇంటర్నల్ కమిటీ మరియు లోకల్ కమిటీల గురించి సాధికారత కేంద్ర కోఆర్డినేటర్ దయా అరుణ వివరించారు. జి సి డి ఓ జి. కవిత రెడ్డి మహిళా చట్టాలపై, మహిళా ఆరోగ్యం మరియు విద్య యొక్క ప్రాముఖ్యత వివరించారు. మంథని సిడిపిఓ యూ. పుష్పలత అంగన్వాడీ సేవలు మరియు పిల్లల ఎదుగుదలకు సంబందించి మాట్లాడారు. బరోసా కోఆర్డినేటర్ ఆశ్రిత బాధిత మహిళలకు సంబంధించిన అంశాలపై మాట్లాడినారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, టీఎంసీ కందుల స్వప్న, సాధికారత అకౌంటెంట్ సమత, స్వర్ణలత, ఆర్ పిలు, ఓబీ లు, మున్సిపల్ ఆఫీసు సిబ్బంది మరియు సానిటేషన్ వర్కర్స్ తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ జయంతి వేడుకలకు హాజరుకండి

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 27 :** పెద్దపెల్లి జిల్లా మంథని నియోజకవర్గ కేంద్రంలో గురువారం ఉదయం ఎనిమిది గంటలకు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ అన్న నందమూరి తారక రామారావు 104 వ జయంతి ఉత్సవాలను విజయవంతం చేయాలని తెలుగుదేశం పార్టీ పెద్దపల్లి పార్లమెంట్ నియోజకవర్గ నాయకులు పందె భాస్కర చారి కోరారు. అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పెద్దపల్లి నిర్వహించడం జరుగుతుందని పిలుపునిచ్చారు. పార్టీ ఆవిర్భావ దినోత్సవం మరియు అన్న తారక రామారావు గారి జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా నిర్వహించే మహానాడు కార్యక్రమం దేశ ప్రధాని నరేంద్ర మోడీ పిలుపుమేరకు వర్చువల్ గా సాగుతున్న విషయం అందరికి తెలిసిందే.మంథని పట్టణ కేంద్రంలో గల ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల అలంకరణ, కేక్ కట్చేసి జూనియర్ కాలేజ్ ఎదురుగా గల తెలుగు దేశం పార్టీ జెండా గద్దె పై పార్టీ పతాకావిష్కరణ ఉంటుంది.కావున నియోజక వర్గంలోని అన్ని మండలాల అధ్యక్ష కార్యదర్శులు మరియు క్రియాశీల సభ్యులు వివిధ అనుబంధ సంఘాలనాయకులు, మహిళలు యువకులు సకాలంలో హాజరై విజయవంతం చేయవలసిందిగా కోరుతున్నాం .పెద్దపల్లి పార్లమెంట్ ఆడహక్ కమిటీ సభ్యులు,రామగుండం నియోజకవర్గ రాష్ట్ర పార్టీ పరిశీలకులు.



# రైతుకు కొనుగోలు పత్రం ఇవ్వకపోతే సీఈఓలను సస్పెండ్ చేస్తాం

## - ఎమ్మెల్యే, జిల్లా కలెక్టర్



**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 27 :** కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు రైతుకు కొనుగోలు పత్రం ఇవ్వకపోతే సిఈఓ లను సస్పెండ్ చేస్తామని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు తెలిపారు. బుధవారం భూపాలపల్లి మండలం ఎస్ ఎం కొత్తపల్లి తడిచిన ధాన్యాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ కొనుగోలు కేంద్రాలలో రైతులకు ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని తెలిపారు.రైతులకు దాన్యం కొనుగోలు పత్రాలను కచ్చితంగా అందజేయాలని కొనుగోలు కేంద్రాల ఇన్చార్జులు కొనుగోలు పత్రాలు అందించకపోతే సంబంధిత సీఈఓ లపై చర్యలు తీసుకుంటామని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు, మిల్లర్లు కుమ్మక్కై రైతులను ఇబ్బందులకు గురి చేస్తే క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు. కొనుగోలు కేంద్రాలలో హమాలీల సంఖ్య పెంచాలని మాయిచ్చర్ వచ్చిన ధాన్యాన్ని ఎప్పటికప్పుడు కొనుగోలు చేసి మిల్లలకు లారీలలో తరలించాలని ఆయన తెలిపారు.ప్రభుత్వం ఎప్పుడు రైతులకు అండగా ఉంటుందని తడిసిన ధాన్యం సైతం కొనుగోలు చేసి రైతులకు న్యాయం చేస్తామన్నారు.మన జిల్లాలో ఇప్పటికే 90%మక్కల కొనుగోలు పూర్తయిందని జిల్లాలో అదనంగా గోదాములుగా ఏర్పాటు చేశామన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్‌శర్మ మాట్లాడుతూ అకాల వర్షాల పట్ల రైతులు అప్రమత్తంగా ఉండాలని ధాన్యం తడవకుండా టార్పాలిన్లతో కప్పి ఉంచాలని తెలిపారు.కాంట అయిన ధాన్యాన్ని రైతులు తమ సొంత ట్రాక్టర్ల ద్వారా మిల్లులకు తరలించుకోవచ్చని రవాణా చార్జీలు ప్రభుత్వం చెల్లిస్తుందని తెలిపారు.కొనుగోలు కేంద్రాల్లో నిర్వాహకులు అవకతవకలు పాల్పడితే వ సస్పెండ్ చేస్తామని క్రమ శిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్,సివిల్ సప్లై అధికారి కిరణ్ కుమార్,జిల్లా కోపరేటివ్ అధికారి వాలియా నాయక్, చిట్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ గుమ్మడి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.

### హుజురాబాద్ మునిసిపల్ కౌన్సిల్ సమావేశంలో..

# అభివృద్ధి పనులకు ఆమోదం

**-కోటి యాభై లక్షలతో కౌన్సిల్ హాల్ నిర్మాణం**

**-వార్డుల్లో అభివృద్ధి పనులకు రెండు కోట్ల యాభై లక్షలు**





**చురకలు ప్రతినిధి హుజురాబాద్ మే 27 :** హుజురాబాద్ మున్సిపాలిటీ లో చైర్ పర్సన్ ఆర్ సుహాసిని అధ్యక్షతన బుధవారం జరిగిన కౌన్సిల్ సమావేశంలో పలు అభివృద్ధి పనులకు ఆమోదం తెలిపారు.ప్రస్తుతమున్న మున్సిపల్ కార్యాలయ మొదటి అంతస్తులో సమావేశ మందిరం నిర్మాణాన్ని రూ.కోటి యాభై లక్షలతో నిర్మించాలని నిర్ణయించారు.అలాగే 30 వార్డుల్లో అభివృద్ధి కార్యక్రమాలకు రూ. రెండు కోట్ల యాభై లక్షలు కేటాయించారు. విద్యుత్ దీపాల మరమ్మతులకు సెంట్రల్ లైటింగ్ కోసం రూ.ఐదు లక్షలు కేటాయించారు.బక్రీద్ ఏర్పాట్ల కోసం రూ.రెండు లక్షలు కేటాయించారు.దోమల నివారణకు లక్షణాలు లక్ష 49 వేల రూపాయల తో రెండు ఫాగింగ్ మిషన్లు కొనుగోలు చేయాలని నిర్ణయించారు. తాగునీటి సరఫరా మరమ్మతుల కోసం ఐదు లక్షలు కేటాయించారు.ఈ సమావేశంలో వైస్ చైర్మన్ గూడూరు అంజలి, మున్సిపల్ కమిషనర్ బి కిషన్, మేనేజర్ ఆర్ భూపాల్ రెడ్డి, సానిటరీ ఇన్స్పెక్టర్ డి కిరణ్, టెక్నికల్ అధికారి నరేష్, టౌన్ ప్లానింగ్ అధికారి అశ్విని గాంధీ, రెవెన్యూ ఇన్స్పెక్టర్ రమేష్, జూనియర్ అకౌంటెంట్ సిహెచ్ గోపాల్ రెడ్డి, శంకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

# కొనుగోళ్లపై ప్రతిపక్షాల ప్రచారాలు నమ్మొద్దు

## -మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి



**చురకలు విలేఖరి,తిమ్మాపూర్ మే 27 :** ధాన్యం కొనుగోళ్ల విషయంలో రైతులు ఎలాంటి ఆందోళనకు గురికావద్దని, ప్రతిపక్షాలు చేస్తున్న తప్పుడు ప్రచారాన్ని నమ్మొద్దని మానకొండూర్ ఎమ్మెల్యే, టీపీసీసీ ఎస్సీ సెల్ చైర్మన్ డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ కోరారు. కరీంనగర్ నగర పాలక సంస్థ 7వ డివిజన్ పరిధిలోని సదాశివపల్లి గ్రామంలో మహిళ సంఘాల సభ్యులకు చీరలు, గ్రామానికి చెందిన ఏడుగురికి సీఎంఆర్ఎఫ్ చెక్కులను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతిపక్షాలు రాజకీయ ప్రయోజనాల కోసం రైతుల్లో అయోమయం సృష్టించే ప్రయత్నం చేస్తున్నాయని విమర్శించారు. గత పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో రైతాంగాన్ని, వ్యవసాయ రంగాన్ని ఏ మాత్రం పట్టించుకోలేదని, ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల సంక్షేమం, అభివృద్ధికి చిత్తశుద్ధితో పాటుపడుతుంటే విమర్శలు చేయడం ఎంత వరకు సమంజసమని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా రైతులు వాస్తవాలను గుర్తించి ప్రభుత్వంపై విశ్వాసం ఉంచాలని అన్నారు. రైతుల సంక్షేమమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని, వారి అభివృద్ధికి అనేక పథకాలు అమలు చేస్తున్నామని వివరించారు.రైతు పండించిన ప్రతి గింజ కొంటామని, కొనుగోళ్ల విషయంలో అపోహలు వీడాలని డాక్టర్ కవ్వంపల్లి సత్య నారాయణ రైతులను కోరారు. రైతులు పండించిన ధాన్యానికి సరైన ధర లభించేలా కొనుగోలు కేంద్రాలను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని ఎమ్మెల్యే పేర్కొన్నారు. కొనుగోలు ప్రక్రియలో ఎక్కడైనా సమస్యలు ఎదురైతే వెంటనే అధికారుల దృష్టికి తీసుకురావాలని రైతులను కోరారు. రైతుల శ్రమ వృథా కాకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటోందని చెప్పారు. రైతుల కోసం పనిచేస్తున్న ప్రజా ప్రభుత్వాన్ని విమర్శించడం కంటే, అభివృద్ధికి సహకరించాలని ప్రతిపక్షాలకు డాక్టర్ కవ్వంపల్లి సూచించారు. ఈ కార్యక్రమంలో కరీంనగర్ నగర పాలక సంస్థ కమిషనర్ ప్రఫుల్ దేశాయ్, ఉప కమిషనర్ వేణుమాధవ్, స్థానిక కార్పొరేటర్ ఆకుల నందిని, డివిజన్ అధ్యక్షుడు బండి మల్లేశం, జిల్లా కాంగ్రెస్ కమిటీ ఉపాధ్యక్షుడు నందగిరి రవీంద్రచారి, మానకొండూర్ మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ద్యావ శ్రీనివాస్ రెడ్డి, పార్టీ నాయకులు ఏనుగు చుక్కారెడ్డి, రామిడి తిరుపతి, సింగిరెడ్డి మల్లారెడ్డిస ఎస్ సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# అక్రమంగా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవు

**చురకలు విలేఖరి వీణవంక మే 27 :** వీణవంక మండలం కొండపాక గ్రామంలోని మానేరు వాగు నుండి ఎలాంటి అనుమతులు లేకుండా ఇసుక తరలిస్తున్న ఇసుక ట్రాక్టర్ ను బుధవారం రెడ్డిపల్లి గ్రామ బస్ స్టాండ్ వద్ద పట్టుకొని ట్రాక్టర్ డ్రైవర్ , ఓనర్ పై కేసు నమోదు చేసినట్లు వీణవంక ఎస్సై ఆవుల తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. అనుమతుల్లేకుండా ఇసుకను తరలిస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.

# నాయబ్ తాసిల్దార్లకు కోర్టు ప్రొసీడింగ్స్ వివరిస్తున్న అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్





**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 27 :** నాయబ్ తాసిల్దార్లకు కోర్టు ప్రొసీడింగ్స్ గురించి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ శ్రీలక్ష్మీప్రసాద్ వేముల. బుధవారం వివరించారు.నాయబ్ తాసిల్దార్లకు శిక్షణా కార్యక్రమములో భాగంగా రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పి మహేష్ బి. గీతే ఉత్తర్వుల మేరకు కోర్టు అవేర్నెస్ ప్రోగ్రాం నిమిత్తం డిస్ట్రిక్ట్ కోర్ట్ సిరిసిల్లకు గురువారం 1.శైలు కిరణ్ 2.రాకేష్,3 సాయి ప్రశాంత్ రెడ్డి,నాయబ్ తాసిల్దార్లకు కోర్టు ప్రొసీడింగ్స్ గురించి అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అసిస్టెంట్ డైరెక్టర్ అఫ్ ప్రాసిక్యూషన్స్ శ్రీ లక్ష్మీప్రసాద్ వేముల వివరించారు.

# త్వరలోనే వరి కొనుగోలు పూర్తి చేస్తాం

**-ప్రభుత్వ విప్ విజయ రమణారావు**



**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ మే 27 :** త్వరలోనే వరి కొనుగోలు పూర్తి చేస్తామని పెద్దపెల్లి ఎమ్మెల్యే ప్రభుత్వ విప్ చింతకుంట విజయ రమణారావు అన్నారు.పెద్దపల్లి పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో వ్యవసాయ శాఖ, పౌరసరఫరాల శాఖల అధికారులతో మరియు రైస్ మిల్లర్లతో, లారీ అసోసియేషన్ వారితో ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోలు ప్రక్రియ గురించి ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ విజయరమణ రావు మాట్లాడుతూపెద్దపల్లి నియోజకవర్గంలో ధాన్యం మరియు మొక్కజొన్న కొనుగోళ్లు 80 శాతం వరకు పూర్తయిందని మిగిలిన కొనుగోళ్లు పూర్తి స్థాయిలో త్వరితగతిన పూర్తి చేయాలని దానికి అనుగుణంగా చర్యలను తీసుకోవాలని అధికారులను ఆదేశించడం జరిగిందని అదేవిధంగా ధాన్యం దిగుమతి విషయంలో రైస్ మిల్లర్లు వేగం పెంచాలని రైస్ మిల్లర్లను కోరడం జరిగిందని అన్నారు. ధాన్యం వర్షాల ద్వారా తడిచిన, రంగు మారిన కొనుగోలు చేస్తామని రైతులు ఎవరూ అధైర్యపడవద్దని సూచించారు. కొనుగోలు కేంద్రాల నుండి తూకం వేసిన ధాన్యాన్ని రైస్ మిల్లులకు సరఫరా చేసే విషయంలో లారీ అసోసియేషన్ వారు సహకరించాలని రైతులను ఎవ్వరూ ఇబ్బందులకు గురిచేయవద్దని తెలిపారు. ధాన్యం కొనుగోళ్ల విషయంలో ఎప్పటికప్పుడూ సమీక్షలు నిర్వహిస్తూ పారదర్శకంగా మరియు బాధ్యతాయుతంగా వ్యవహరిస్తున్నామని గుర్తు చేశారు. రైతులు ఎవ్వరూ ప్రతిపక్షాల కల్లబొల్లి అసత్యపు మాటలను నమ్మవద్దని రైతుల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ఉందని గుర్తు చేశారు.ఈ సమీక్షా సమావేశంలో పౌరసరఫరాల శాఖ డి.ఎం శ్రీకాంత్ రెడ్డి,,శ్రీనాథ్ అధికారులు, , రైస్ మిల్లుల యజమానులు, లారీ అసోసియేషన్ వారు మరియు తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోళ్లపై బహిరంగ చర్చకు సిద్ధం

**-ఎంపీ రఘునందన్ రావు సవాల్**

**చురకలు ప్రతినిధి,జయశంకర్ భూపాలపల్లి, మే 27 :** రాష్ట్రంలో ధాన్యం కొనుగోళ్ల వ్యవహారంపై అధికార కాంగ్రెస్ పార్టీ బహిరంగ చర్చకు రావాలని మెదక్ ఎంపీ రఘునందన్ రావు సవాల్ విసిరారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూరులో బీజేపీ ఆధ్వర్యంలో నిర్వహించిన రైతు గోస – – బీజేపీ భరోసా' కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా మాట్లాడారు. ధాన్యం కొనుగోలు విషయంలో ప్రభుత్వం రైతులకు ఏం చేసిందో నిరూపించాలని డిమాండ్ చేస్తూ.. చర్చకు సంబంధించిన స్థలం, సమయం కాంగ్రెస్ నేతలే ఖరారు చేయాలని ఆయన అన్నారు.



**కొనుగోలు కేంద్రాల్లో అస్తవ్యస్త పరిస్థితులు**

బీజేపీ ఫ్లోర్ లీడర్ ఏలేటి మహేశ్వర్ రెడ్డి, ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యేలు కాటిపెల్లి వెంకటరమణారెడ్డి, పైడి రాకేష్ రెడ్డి, రామారావు పటేల్ తదితర ముఖ్య నేతలతో కలిసి బీజేపీ బృందం కొనుగోలు కేంద్రాలను సందర్శించి రైతుల సమస్యలను అడిగి తెలుసుకుంది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వ అనాలోచిత విధానాల వల్ల రాష్ట్రవ్యాప్తంగా వరి, మొక్కజొన్న కొనుగోళ్లు గందరగోళంగా మారాయని మండిపడ్డారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలను వారు ఎత్తిచూపారు. కేంద్రాల్లో టార్పాలిన్లు, తాగునీరు, నీడ, రవాణా వంటి కనీస వసతులు కరువయ్యాయి. కొనుగోళ్లలో జాప్యం కారణంగా రోజుల తరబడి నిరీక్షించాల్సి వస్తోందని, అకాల వర్షాలకు ధాన్యం తడిసి రైతులు లక్షల్లో నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. సేకరించిన ధాన్యానికి సకాలంలో డబ్బులు చెల్లించకపోవడంతో రైతులు తీవ్ర ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోళ్లలో కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిగా విఫల మైందని ధ్వజమెత్తారు. రైతాంగానికి బీజేపీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని, ప్రతి గింజ కొనుగోలు చేసే వరకు మరియు రైతులకు న్యాయం జరిగే వరకు తమ పోరాటం ఆగదని బీజేపీ నాయకులు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఏడునూతుల నిషిధర్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి, కిసాన్ మోర్చా నేతలు, భారీ సంఖ్యలో స్థానిక రైతులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

### రామకృష్ణాపూర్‌లో జరిగిన

# చైన్ స్నాచింగ్ కేసును ఛేదించిన పోలీసులు

**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ (మంచిర్యాల) మే 27 :** రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని శ్రీనివాస్‌నగర్‌లో నిద్రిస్తున్న మహిళ మెడలో నుంచి బంగారుపూసల త్రాడు దొంగతనానికి గురైంది. ఈ ఘటనకు సంబంధించి నల్లాల రాయమల్లక్క భర్త లింగయ్య,వయస్సు 66 సంవత్సరాలు, శ్రీనివాస్‌నగర్, రామకృష్ణాపూర్ అనే మహిళ బుధవారం రామకృష్ణాపూర్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఫిర్యాదులో, తాను మరియు తన భర్త లింగయ్య 25.మధ్యాహ్న సమయంలో ఇంట్లో నిద్రిస్తున్న సమయంలో గుర్తుతెలియని దొంగలు తన మెడలో ఉన్న బంగారు పూసల త్రాడును దొంగిలించి వెళ్లినట్లు పేర్కొన్నారు. ఈ సంఘటనపై సమాచారం అందుకున్న రామకృష్ణాపూర్ పోలీసులు కేసు




నమోదు చేసి,రామగుండం పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ ఆదేశాల మేరకు బెల్లంపల్లి ఏసీపీ కిరణ్‌కుమార్ ఆధ్వర్యంలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి నిందితుల కోసం గాలింపు చేపట్టారు. పోలీసులకు అందిన సమాచారం మేరకు చైన్‌స్నాచింగ్‌కు పాల్పడిన నిందితులు గజ్జి శ్యామ్‌తండ్రి బక్కయ్య, వయస్సు 38 సంవత్సరాలు, కులం: యాదవ్, వృత్తి: టెంట్ హౌస్ కార్మికుడు,నివాసం: శ్రీనివాస్‌నగర్, రామకృష్ణాపూర్ మరియు గజ్జి రమ అలియాస్ ఐలక్క, భర్త శ్యామ్, వయస్సు 35 సంవత్సరాలు,, నివాసం శ్రీనివాస్‌నగర్, రామకృష్ణాపూర్ అని గుర్తించారు. దొంగిలించిన సొత్తును అమ్మేందుకు మంచిర్యాలకు వెళ్లేందుకు సింగరేణి ఏరియా హాస్పిటల్ ఆటోస్టాండ్ వద్దకు వచ్చిన నిందితులను రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్ మరియు సిబ్బంది బుధవారం మధ్యాహ్నం అదుపులోకి తీసుకొని,వారి వద్ద నుంచి దొంగిలించిన బంగారు పూసల త్రాడును స్వాధీనం చేసుకున్నారు. ఈ సందర్భంగా మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పర్వ రమేష్ మాట్లాడుతూ, నిందితులు జల్సాలకు అలవాటు పడి ఆర్థిక ఇబ్బందుల కారణంగా దొంగతనాలకు పాల్పడినట్లు తెలిపారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు పోలీసులు వెంటనే స్పందించి నిందితులను పట్టుకున్నట్లు పేర్కొన్నారు. ఈ కేసును ఛేదించడంలో కీలక పాత్ర పోషించిన రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్ మరియు పోలీస్ సిబ్బందిని అభినందిస్తూ వారికి రివార్డులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మందమర్రి సర్కిల్ ఇన్‌స్పెక్టర్ పర్వ రమేష్, రామకృష్ణాపూర్ ఎస్ఐ శ్రీధర్ మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# శ్రీ ధర్మరాజు పట్టాభిషేకానికి కన్నుల పండుగగా శోభయాత్ర

**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డిపేట మే 27 :** ఎల్లారెడ్డిపేట మండల కేంద్రం లోని సత్సంగ సదనం శ్రీశ్రీశ్రీ సరస్వతీ గోవిందా రాజుల చారి టేబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఈ నెల20వ తేదీ నుండి 28 వతేదీ వరకు శ్రీ మహాభారత జ్ఞాన యజ్ఞం నిర్వహించబడుతుంది. శ్రీ శృంగేరి శారదపీఠ ఆస్థాన పౌరాణికులు బ్రహ్మశ్రీ డాక్టర్ గర్రెపల్లి మహేశ్వర శర్మ ఆధ్వర్యంలో శ్రీధర్మరాజు పట్టాభిషేకం గురువారం మధ్యాహ్నం 12:35 నిమిషములకు అంగరంగ వైభవంగా నిర్వహించబడుతుందని అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి తెలిపారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎల్లారెడ్డిపేట శ్రీ మార్కండేయ మందిరం నుండి సత్సంగ





సదనం వరకు భక్తులు భక్తిశ్రద్ధలతో హరేరామనామస్మరణ చేస్తూ నృత్యాలు చేస్తూ డిజియో భక్తి పాటలతో శోభ యాత్ర సాగింది. ఘనంగా జరిగింది. మహాభారత జ్ఞానయజ్ఞంను ఎంపీడీవో సత్తయ్య బుధవారం సందర్శించగా సత్సంగ సదనం శ్రీశ్రీశ్రీ సరస్వతీ గోవిందా రాజుల చారిటేబుల్ ట్రస్ట్ అధ్యక్షులు బ్రహ్మచారి లక్ష్మారెడ్డి, కార్యదర్శి నగుబోత్ శ్రీనివాస్ గుప్తా,గంప నాగేంద్ర గుప్తా,రామ్ రెడ్డిసార్ ద్యావ దేవయ్య యాదవ్‌లు శాలువా కప్పి సన్మానించి హరేరామ హరే రామ న్నామస్మరణ జ్ఞాపికలను అందజేశారు. శోభాయాత్రలో శ్రీవేణుగోపాల్‌స్వామి గోదాగోష్టి భక్త బృందం,గ్రామానికి చెందిన మహిళా భక్తులు సత్సంగ సధనం ప్రతినిధులు బండారి బాల్ రెడ్డి గోపిక దాసు,గన్న పద్మారెడ్డి గుండారం రవీందర్రావు , పోతు ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

# బక్రీద్ పండుగకు పటిష్ట బందోబస్తు

**-కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా ముమ్మర వాహన తనిఖీలు**

**-క్షేత్రస్థాయిలో 'నాఖాబంది'ని స్వయంగా పరిశీలించిన పోలీస్ కమిషనర్ గౌష్ ఆలం**

**-ప్రశాంత వాతావరణంలో పండుగ జరుపుకోవాలి; ప్రజలు పోలీసులకు సహకరించాలి: సీపీ పిలుపు**



**చురకలు ప్రతినిధి కరీంనగర్ మే 27 :** రేపు (గురువారంనాడు) రానున్న బక్రీద్ పండుగను పురస్కరించుకుని కరీంనగర్ కమిషనరేట్ వ్యాప్తంగా పోలీస్ యంత్రాంగం అత్యంత పటిష్టమైన భద్రతా చర్యలను చేపట్టింది. పండుగ వేళ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా, శాంతిభద్రతలను కాపాడేందుకు కమిషనరేట్ పరిధిలోని అన్ని కీలక ప్రాంతాల్లో పోలీసులు ముమ్మర వాహన తనిఖీలు (నాఖాబంది) నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా కరీంనగర్ పోలీస్ కమిషనర్ శ్రీగౌష్ఆలం క్షేత్రస్థాయిలో పర్యటించి, నగరంలో జరుగుతున్న నాఖాబంది కార్యక్రమాన్ని, వాహన తనిఖీలను స్వయంగా పరిశీలించారు. విధుల్లో ఉన్న సిబ్బందికి తగిన సూచనలు, సలహాలు అందించారు.

**ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ:**

"ప్రజలందరూ బక్రీద్ పండుగను అత్యంత ప్రశాంతమైన, సోదరభావ వాతావరణంలో జరుపుకునేలా చూసేందుకే ఈ ముందస్తు భద్రతా చర్యలు చేపట్టాం. కమిషనరేట్ పరిధిలో భద్రతను కట్టుదిట్టం చేశాం. ప్రతి ఒక్కరూ చట్టాన్ని గౌరవించి, శాంతిభద్రతల పరిరక్షణలో పోలీసులకు పూర్తి స్థాయిలో సహకరించాలి."అనుమానాస్పద వ్యక్తులు లేదా వాహనాలు కనిపిస్తే వెంటనే స్థానిక పోలీసులకు సమాచారం అందించాలని సీపీ కోరారు. పండుగను శాంతియుతంగా ముగించేందుకు ప్రజలు, అన్ని వర్గాల నాయకులు పోలీస్ శాఖకు అండగా నిలవాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# జాతీయ స్థాయి పోటీల్లో కాంస్య పథకం సాధించిన శ్రీలత



**చురకలు ప్రతినిధి కమాన్‌పూర్ మే 27 :** ఆల్ ఇండియా పోలీస్ యోగాసన పోటీల్లో కాంస్య పతకాన్ని కమాన్ పూర్ లో పనిచేస్తున్న కూరపాటి శ్రీలత సాధించారు. హర్యానా రాష్ట్రంలోని కర్నాల్‌లో నిర్వహించిన జాతీయ స్థాయి పోలీస్ క్రీడల్లో తెలంగాణ పోలీస్ ప్రతిష్టను చాటుతూ కమాన్‌పూర్‌కు చెందిన మహిళా పోలీస్ కానిస్టేబుల్ శ్రీలత కూరపాటి విశేష ప్రతిభ కనబరిచారు. మధుబన్‌లోని వచ్చేర్ స్టేడియంలో మే 23 నుంచి 27 వరకు జరిగిన "3వ ఆల్ ఇండియా పోలీస్ వెయిట్‌లిఫ్టింగ్ క్లస్టర్ -- యోగాసన" పోటీల్లో తెలంగాణ పోలీస్ తరఫున పాల్గొన్న ఆమె కాంస్య పతకం సాధించి రాష్ట్రానికి గర్వకారణంగా నిలిచారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని గోదావరిఖని సబ్ డివిజన్, కమాన్‌పూర్ పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న పీసీ శ్రీలత కూరపాటి తెలంగాణ నుంచి ఈ జాతీయ స్థాయి పోటీలకు ఎంపికైన ఏకైక అథ్లెట్ కావడం విశేషం. గతంలో సైబరాబాద్ పోలీస్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి పోటీల్లోనూ బహుమతులు సాధించిన ఆమె, ఈసారి జాతీయ స్థాయిలో పతకం సాధించి తెలంగాణ పోలీస్ శాఖకు ప్రత్యేక గుర్తింపు తీసుకొచ్చారు. శ్రీలత విజయంపై రామగుండం పోలీస్ కమిషనరేట్ అధికారులు హర్షం వ్యక్తం చేశారు. విధుల్లో నిబద్ధతతో పాటు క్రీడల్లోనూ ప్రతిభ కనబరచడం ప్రశంసనీయమని కొనియాడారు. క్రమశిక్షణ, పట్టుదల, నిరంతర సాధనతోనే ఈ విజయాన్ని సాధించగలిగానని పేర్కొన్నారు. కమాన్‌పూర్ ప్రాంతానికి చెందిన మహిళా పోలీస్ జాతీయ స్థాయిలో రాణించడం స్థానిక ప్రజల్లో ఆనందాన్ని నింపింది. యువత క్రీడల్లో ముందుకు రావడానికి శ్రీలత కూరపాటి ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు అభిప్రాయపడ్డారు. ఆమె కాస్య పతకం రావడం పట్ల కమాన్ పూర్ పోలీసులు హర్షం వ్యక్తం చేశారు.

# కొనుగోళ్ళు సాధ్యమైనంత త్వరగా పూర్తి చేయాలి

**-జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**చురకలు ప్రతినిధి ఎల్లారెడ్డి పేట మే 27 :** తుది దశకు చేరుకున్న ధాన్యం కొనుగోళ్ళ ప్రక్రియ సాధ్యమైనంత త్వరగా పూర్తి చేసేందుకు క్షేత్ర స్థాయిలో చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ గరిమ అగ్రవాల్ ఆదేశించారు.బుధవారం గంభీరావుపేట మండలం సముద్రలింగాపూర్ గ్రామం లో ఐకేపీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని కలెక్టర్ తనిఖీ చేశారు.ఇప్పటివరకు ఈ కేంద్రంలో ఎంత ధాన్యం సేకరించారు? ఎంత వరకు ట్యాబ్ ఎంట్రీ పూర్తి చేశారు అనే వివరాలను కొనుగోలు కేంద్రం నిర్వాహకులను కలెక్టర్ ఆరా తీయగా,ధాన్యం కొనుగోలు ప్రక్రియ తుది దశకు చేరుకుందని,తూకం వేసిన బస్తాలను మిల్లుకు వాహనాల ద్వారా తరలిస్తున్నామని కలెక్టర్‌కు వివరించారు.తూకం వేసిన బస్తాలను జాప్యం చేయకుండా కొనుగోలు కేంద్రాల నుండి తరలించాలని కలెక్టర్ సూచించారు.ట్యాబ్ ఎంట్రీ ప్రక్రియపై ఆరా తీశారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వ పరంగా అన్ని రకాల చర్యలు తీసుకోవడం జరుగు తుందని తెలిపారు.ముందుగానే టార్పాలిన్లు సరిపడా అందుబాటులో పెట్టుకోవడం ద్వారా వర్షాలకు ధాన్యం తడవకుండా ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాల నుండి మిల్లుకు తరలించిన అనంతరం మిల్లులో అన్ లోడింగ్ వేగవంతం చేసేలా పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు. సన్న రకాల సాగుపై దృష్టి సారించాలని రైతులను కోరారు.తనిఖీలో మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ కొమిరిశెట్టి విజయ, గ్రామీణాభివృద్ధి శాఖ అధికారి లక్ష్మీనారాయణ, జిల్లా పౌర సరఫరాల అధికారి బుచ్చిబాబు, వ్యవసాయ అధికారిణి అఫ్జల్ బేగం, తహసీల్దార్ మారుతి రెడ్డి, ఎంపీడీఓ రాజేందర్ సముద్ర లింగాపూర్ గ్రామ సర్పంచ్ కమ్మరి గంగ సాయవ్వ రాజారాం వార్డ్ మెంబర్ ఎర్ర సంతోష్ గౌడ్ ఎంపీడీవో మార్కెట్ కమిటీ చైర్మన్ విజయలక్ష్మి మహిళా సంఘ అధ్యక్షురాలు పరకాల సంధ్యారాణి ఐకెపిసిసి లావణ్య బొల్లిరూప పెంటం లక్ష్మి పాక దేవరాజు గ్రామస్తులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం నానిన మొలకెత్తిన చివరిగింజ వరకు కొనుగోలు చేస్తాం

**-రైతులు భయందోళనలకు గురికావద్దు**
**-ఓర్వలేక నాయకులు రకరకాల రాధాంతాలు సృష్టించి రైతుల రూపాల్లో ఆందోళనలు చేస్తున్నారు**
**-సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్రెడ్డి**



**చురకలు ప్రతినిధి ఎన్నారెడ్డిపేట మే 27 :** అకాల వర్షాలకు వరి ధాన్యం నానిన మొలకెత్తిన చివరిగింజ వరకు ప్రభుత్వ బాధ్యతగా కొనుగోలు చేస్తా మని రైతులు వారి వీరి మాటలు విని భయందోళనలకు గురికావద్దని సిరిసిల్ల శాసనసభ నియోజకవర్గం కాంగ్రెస్‌పార్టీ ఇన్చార్జి కేకే మహేందర్‌రెడ్డి అన్నారు.ఎల్లారెడ్డిపేట మండలంలో వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను కేకే మహేందర్‌రెడ్డి బుధవారం పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులు రక్తాన్ని రంగరించి అరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యం నిన్నటి రోజున కురిసిన అకాల వర్షానికి ఐకెపి సెంటర్లో అవి తడిసి రైతులు ఇబ్బందులకు గురి అయినా మాట వాస్తవమే అయినా ఎవరెన్ని అవాకులు చెవాకులు పేలిన రాజకీయాలు చేసిన వాటిని పక్కనపెట్టి రైతులకు మేలు చేసే కాంగ్రెస్ పార్టీకి అండగా నిలువాలన్నారు.రైతులు తల ఎత్తుకొని తిరిగేలా రైతులకు మేలు చేసే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అన్నారు.వ్యవసాయం దండుగా కాదు ఓ పండుగ అని చెప్పి ఆరోజు విధివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి రైతులకు ఉచిత కరెంటు ఏకకాలంలో లక్ష రూపాయల రుణ మాఫీ చేశారని ఆయన గుర్తు చేశారు, తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీకి పట్టం కడితే తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి అయ్యారని అనంతరం ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిన ఘనత సిఎం రేవంత్ రెడ్డి కే దక్కిందన్నారు.అతివృష్టి అనావృష్టి వల్ల నష్టపోయిన రైతులకు నష్టపరం పరిహారం ఇస్తూ సన్న బియ్యం పండించిన రైతులకు ప్రోత్సాహకంగా బోనస్ ఇస్తూ పండించిన ప్రతి గింజను కొనేదిశగా ప్రయత్నం చేస్తుంది అన్నారు.గత బి.ఆర్.ఎస్ ప్రభుత్వ పుణ్యం వల్ల రైసు మిల్లర్లతో లేబర్లతో ఇబ్బందులు ఉన్నప్పటికీ వాటిని అధిగమించి రైతుల అండదండలతో ముందుకు నడుస్తూ ప్రభుత్వం రైతుల పక్షాన నిలుస్తుంది వరి ధాన్యాన్ని కొనుగోలు చేసిన నాలుగు ఐదు రోజుల్లో రైతుల బ్యాంకు ఖాతాల్లో డబ్బులు వేయడం జరుగు తుందన్నారు.రాజకీయ నాయకులు కొందరు ఓర్వలేక రకరకాల రాధాంతాలు సృష్టించే ప్రయత్నాలు చేస్తున్నారని నాయకులు రైతుల రూపంలో రోడ్లపైకి వచ్చి ధర్నాలు రాస్తారోకోలు ఆందోళనలు చేస్తున్నారని వారు పన్నిన పన్నాగాలు ఒక్కొక్కటిగా అక్కడక్కడ బయటకు వస్తున్నాయని వారి మాటలను రైతులు పెడచెవిన పెట్టాలని లొంగిపోవద్దని నిజంగా రైతులు ఆందోళన చేస్తే రైతులకు విజ్ఞప్తి చేస్తాం అవసరమైతే దండం పెడతాం ఆందోళనలను విరమింప చేస్తామన్నారు ,రైతులు కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తెస్తే అకాల వర్షాలకు నాని నా మొలకెత్తిన ప్రభుత్వం బాధ్యతగా ప్రతి గింజకొని తీరుతామని రైతులు భయాందోళన చెందాల్సిన అవసరం లేదని రైతులకు దండం పెట్టి చెప్తున్నట్లు కేకే మహేందర్ రెడ్డి ప్రకటించారు.ఆయన వెంట ఏఎంసి చైర్మన్ షేక్ సబేరా బేగం వైస్ చైర్మన్ గుండాడి రాంరెడ్డి పార్టీ మండల అధ్యక్షులు సద్ది లక్ష్మారెడ్డి మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షులు దోమ్మాటి నరసయ్య పట్టణ అధ్యక్షులు చెన్ని బాబు కాంగ్రెస్ పార్టీ నాయకులు మర్రి శ్రీనివాస్ రెడ్డి,డైరెక్టర్లు మెండే శ్రీనివాస్ యాదవ్ షకీల్ రైతులు ఉన్నారు.

# త్యాగోత్సవం బక్రీద్



నేడు సాలెహ్ నగర్ ఈద్గాలో ప్రసంగించనున్న ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్ ఒకప్పుడు జనసంచారమే లేని ఎడారి ప్రాంతమది. ఈనాడు దైవాను గ్రహంతో నిత్యనూతనంగా కళకళలాడుతూ యావత్ ప్రపంచ ముస్లిం సమాజానికి పుణ్యక్షేత్రంగా విరాజిల్లుతోంది. అక్కడ జరిగే హజ్ ఆరాధ నకు, ముస్లిం సమాజం జరుపుకునే ఈదుల్ అజ్ హా పండుగకు అవినా భావ సంబంధం ఉంది. ఈ పండుగకు, హజ్, ఖుర్బానీలకు మూలకా రణం హ్రజత్ ఇబ్రాహీం (అ). ఇబ్రాహీం (అ) గొప్ప దైవప్రవక్త. తన పూర్తిజీవితం ద్వారా దైవప్రసన్నతకు మించిన కార్యం మరొకటి లేదని నిరూపించిన త్యాగధనుడు.

**రుజుమార్గం పట్ల దైవం ప్రసన్నుడయ్యాడు.'నా ప్రియ ప్రవక్తా**

ఒకరోజు ఇబ్రాహీం ప్రవక్త తన చిన్నారి తనయుడు ఇస్మాయిల్ గొంతుకోస్తున్నట్లు కలగన్నారు. ఇది దైవాజ్ఞగా భావించి, తనయునితో సంప్రదించారు. తండ్రికి దగ్గ కొడుకు మరేమీ ఆలో చించకుండా త్యాగానికి సిద్ధమయ్యాడు. వెంటనే ఇబ్రాహీం (అ) తనయుని మెడపై కత్తి పెట్టి 'జుబహ్' చెయ్యడానికి ఉపక్రమించారు. దీంతో ఆ త్యాగధనుల ఇబ్రాహీం! నువ్వుకలను నిజం చేసి చూపించావు. నా పరీక్షలో మీరు సంపూర్ణంగా నెగ్గారు. ఇక భౌతిక చర్యగా మిగిలిపోయిన బలి తతం గంతో నాకు నిమిత్తం లేదు. మీరిప్పుడు సంపూర్ణవిశ్వాసులు. మీ త్యాగానికి గుర్తింపుగా స్వర్గం నుండి ఒక దుంబాను పంపుతున్నాను' అని పలికింది దైవవాణి. వెంటనే ఇస్మాయిల్ స్థానంలో ప్రత్యక్షమైన పొట్టేలును జబహ్ చేశారు ఇబ్రాహీం (అ). నేడు ముస్లిం సమాజం జరు పుకుంటున్న బక్రీద్ పండుగ ఆ మహనీయుల త్యాగస్మరణే. స్తోమత కలిగినవారు హజ్ యాత్రకు వెళతారు. లేనివారు ఇళ్ళవద్దనే పండుగ జరుపుకొని, ఖుర్బానీలు ఇస్తారు. ఆ స్తోమత కూడా లేనివారికి దైవం రెండు రకతుల నమాజు ద్వారా హజ్, ఖుర్బానీల పుణ్యఫలాన్ని ప్రసా దిస్తాడు. కనుక ఇబ్రాహీం, ఇస్మాయిల్ గార్ల స్ఫూర్తిని అందిపుచ్చుకొని త్యాగం, సహనం, పరోపకారం లాంటి సుగుణాలను మనసులో ప్రతి ష్ఠించుకోవాలి. సాటివారి కోసం ఎంతోకొంత త్యాగం చేసే గుణాన్ని అలవరచుకోవాలి. ఈ భావాన్ని మానవుల్లో జనింపజేయడమే ఈదుల్ అజ్ హా పర్వదిన పరమార్థం.



**-ముఫ్తి ఘియాస్ మొహియుద్దీన్**
**అధ్యక్షుడు మజ్లిస్ తహఫుజ్ ఖత్మె నబువ్వత్ రిలీజియస్ ట్రస్ట్ ఉమ్మడి కరీంనగర్ జిల్లా**

# ధూమపానం పొగాకుతో క్యాన్సర్ వస్తుంది

**చురకలు ప్రతినిధి కమాన్ పూర్ (పెద్దపల్లి) మే 27 :** ఐ టి ఐ కళాశాల లో ' ప్రపంచ పొగాకు వ్యతిరేక దినం ' పురస్కరించుకొని , పొగాకు ఉత్పత్తులు వినియోగము మరియు పొగ పీల్చడం వల్ల కలిగే దుష్ప్రభావాలు గురించి అవగాహన కార్యక్రమాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కె ప్రమోద్ కుమార్ ఆదేశము లతో నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డా.రాజమౌళి ప్రోగ్రాం అధికారి ( ఎన్ సి డి), మాట్లాడుతూ, పొగాకు ఉత్పత్తులు వినియోగము మరియు పొగ పీల్చడం వల్ల క్యాన్సర్, గుండె సంబంధించిన మరియు ఊపిర్తితుల వ్యాధులు వస్తాయి.ఇది ఒక ప్రధాన ప్రమాద కారకంగా ఉందని విన్నవించడమైనది.పొగాకు వాడకం వల్ల కలిగే దుష్ప్రభావాల గురించి అవగాహన కల్పించడానికి మరియు పొగాకు నియంత్రణ చర్యలను బలోపేతం చేయడానికి, ప్రతి సంవత్సరం మే 31వ తేదీని ప్రపంచవ్యాప్తంగా ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవంగా పాటిస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ 2026 ప్రపంచ పొగాకు వ్యతిరేక దినోత్సవం యొక్క ఇతివృత్తం " ఆకర్షణను బహిర్గతం చేయడం: నికోటిన్ మరియు పొగాకు వ్యసనాన్ని ఎదుర్కోవడం." (కోప్ట ) చట్టం, 2003 కింద అమలు చర్యలో భాగముగా, బహిరంగ ప్రదేశాలు, బస్ స్టేషన్లు, రైల్వే స్టేషన్లు, విద్యా సంస్థలు మొదలగు ప్రదేశాల్లో పొగ తాగితే 200/- నుండి 10000/- వరకు జరిమానా వేయబడును.కావున యువత పొగకు వినియోగానికి మరియు పీల్చడానికి దూరంగా ఉండాలని చెప్పినారు.ఈ కార్యక్రమంలో రవీంద్రారెడ్డి, ప్రినిపాల్ , సిబ్బంది



మధుసూదన్, ప్రోగ్రాం కో ఆర్డినేటర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.